ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది:12.05.2025 సమయం:13.20 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉద్రిక్తతల నేపథ్యంలో 32 విమానాశ్రయాలకు నిలిపివేసిన పౌర విమాన సేవలను పునరుద్ధరించినట్లు భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ తెలిపింది.
2. రాష్ట్రంలోని మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ విధానం ఈ రోజు అములులోకి వచ్చింది.
3. పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం పాలిసెట్ పరీక్షను రేపు నిర్వహిస్తారు.
4. రాష్ట్రంలో నేటి నుంచి ఐదు రోజుల పాటు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

------------------

**విమాన సర్వీసుల పునరుద్ధరణ**

భారత్, పాకిస్తాన్ మధ్య గత వారం ఉద్రిక్తతల నేపథ్యంలో నిలిపివేసిన విమాన సర్వీసులను తిరిగి పునరుద్దరించినట్లు భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ తెలిపింది. ఉద్రిక్తతల కారణంగా ఈ నెల 15 వరకు 32 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించారు. అయితే కాల్పుల విరమణ,

సరిహద్దుల్లో సాధారణ పరిస్థితుల పునరుద్దరణ దృష్ట్యా తక్షణం ఈ విమానాశ్రయాలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు విమానాశ్రయాల సంస్థ తెలిపింది. ప్రయాణికులు ఎయిర్ లైన్స్ సంస్థలతోను, వాటి వెబ్ సైట్ల ద్వారా విమానాల రాకపోకల గురించి తెలుసుకోవచ్చని సూచించింది.

**NSD**

------------------------------------

**సీఎం - గవర్నర్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు రాజ్ భవన్ లో గవర్నర్ జిష్ణుదేవ వర్మతో సమావేశమయ్యారు. దేశంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి - గవర్నర్ కు తాజా పరిస్థితులను వివరించారు. రాష్ట్రంలో ప్రజల భద్రత కోసం తీసుకున్న చర్యలను గవర్నర్ దృష్టికి తెచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు కూడా ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

**DESK**

**-------------------------**

**పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో తీసుకొచ్చిన స్లాట్ విధానం నేటి నుంచి మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమల్లోకి వచ్చింది. స్లాట్ విధానాన్ని గత నెల 10 నుంచి 22 చోట్ల పైలట్ ప్రాజెక్టుగా చేపట్టారు. స్లాట్ విధానంలో రోజుకు 45 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యేలా పరిమితి విధించారు. పెద్ద కార్యాలయాల్లో ఈ సంఖ్యకు

రెండితలకుపైగా డిమాండ్ ఉండటంతో అదనంగా ఒక్కో సబ్ రిజిస్ట్రార్ ను, సిబ్బందిని నియమిస్తున్నారు. దీనికి తోడు సమీప ప్రాంతాల్లో ఉండే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల విలీనం కూడా చేపట్టారు. పైలట్ ప్రాజెక్టు కింద ఇప్పటికే హైదరాబాద్‌లోని చంపాపేట్, సరూర్‌నగర్ కార్యాలయాలను ఏకీకృతం చేశారు. షాద్‌నగర్, ఫరూక్‌నగర్, సిద్ధిపేట అర్బన్, సిద్దిపేట రూరల్ కార్యాలయాల్లో కొత్తగా ఏకీకృత సేవలు విలీనం చేయనున్నారు. స్లాట్ నమోదు చేసుకుంటే రద్దీని బట్టి ఏ కార్యాలయానికి వెళ్లాలో వినియోగదారులకు కంప్యూటర్ ద్వారా సమాచారం పంపుతారు. వచ్చే నెలాఖరు నుంచి రాష్ట్రంలోని మొత్తం 144 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ విధానం అమలు చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు.

**(DESK)**

------------------------------

**కవిత**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు టీజీఐఐసీలో అందుబాటులో ఉంచిన లక్షా 75 వేల ఎకరాల భూమిని ప్రస్తుత ప్రభుత్వం కుదువపెట్టాలని కుట్ర చేస్తోందని కవిత ఈరోజు హైదరాబాద్ లో విలేకరుల సమావేశంలో ఆరోపించారు.. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో ఇచ్చారని, అన్ని భూములను స్టాక్ ఎక్స్చేంజ్ లో కుదువపెట్టేలా జీవో తీసుకొచ్చారని అన్నారు. మరోవైపు కంచ

గచ్చిబౌలి భూములను కుదువ పెట్టి 10 వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చారని పేర్కొన్నారు.  ప్రస్తుత ప్రభుత్వ అప్పులు, వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలని కవిత డిమాండ్ చేశారు.

**(DESK)**

--------------------------

**నర్సింగ్ దినోత్సవం**

ఫ్లొరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని ఈ రోజు అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ నర్సులు దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్ శుభాకాంక్షలు తెలిపారు. రోగులకు కుటుంబ సభ్యుల కంటే నర్సులే ఎక్కువ సేవలందిస్తున్నారని, కోట్లాది మంది ప్రాణాలు కాపాడడంలో నర్సులు కీలక పాత్రి పోషిస్తున్నారని రాజనర్సింహ్ కొనియాడారు. గతేడాది రాష్ట్రంలో 6 వేల 956 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేశామని మరో 2 వేల 322 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతుంది మంత్రి చెప్పారు.

**PTC/SGRR**

-------------------------

**నర్సింగ్ బైట్**

నర్సింగ్ దినోత్సవం సందర్బంగా ఆసిఫాబాద్ లోని జిల్లా ఆస్పత్రి హెడ్ నర్స్ సఫియా బేగం ఆకాశవాణితో మాట్లాడుతూ, రోగులకు సేవ చేయడం తమ

అదృష్టంగా భావిస్తామని, కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా సేవ చేసామని అన్నారు.

**-------- బైట్ సఫియా బేగం -----------**

**(PTC-ASFB)**

-----------------------

**యుని కోడ్ బైట్**

రైతులందరికి 11 సెంబర్లతో విశిష్ట సంఖ్య కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతులు తమ వివరాలతో వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తలరణ అధికారిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మిస్తాబాద్ మండలం వ్యవసాయ అధికారి దుర్గారాజ్ సూచించారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ..

**---------- బైట్ దుర్గారాజ్ ---------**

**పీటీసీ/రాజన్న సిరిసిల్ల**

----------------------------

**పాలిసెట్**

రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్ రేపు జరగనుంది. దాదాపు లక్ష మందికి పైగా అభర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 276 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాల వరకు పరీక్ష

జరుగుతుంది. నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని, విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్ తో పాటు పెన్సిల్, ఏరెసర్, బ్లూ/బ్లాక్ పెన్, ఐడీ కార్డు తీసుకురావాలని సూచించారు.

**(DESK)**

--------------------------

**బుద్ధ పౌర్ణమి**

ప్రజలకు శాంతి, అహింస సందేశాన్ని అందించిన గౌతమ బుద్ధుని జయంతి, బోధ్ గయలో మహాబోధి వృక్షం కింద ఆయన నిర్వాణం పొందిన రోజును పురస్కరించుకుని బుద్ద పౌర్ణమిని ఈ రోజు భక్తి శ్రద్దలతో జరుపుకుంటున్నారు. దేశంలో అనేక చోట్ల బౌద్దులు, హిందువులు బుద్ద పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నారు. పలుచోట్ల గౌతమ బుద్ధుని విగ్రహాలకు పూలమాలలు వేశారు. హైదరాబాద్ హుస్సేన్ సాగర్ లోని బుద్ద విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

**DESK**

------------------------------

**యాడ్ బుద్ధ జయంతి**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంతో పాటు వాంకిడి, కాగజ్ నగర్ కేంద్రాలలో బుద్ధ జయంతి వేడుకల ను ఘునంగా ఘునంగా నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని

లుంబిని దీక్ష భూమిలో నిర్వహించిన బుద్ధ జయంతి వేడుకలకు భారతీయ బౌద్ధమసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహల్కార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బుద్ధ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, బౌద్ధ ఉపాసకులకు గౌరవ వేతనం చెల్లించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా బౌద్ధ దమ్మ దీక్షలు ప్రారంభించారు.

**(PTC/ASFB)**

-----------------------------

**మిస్ వరల్డ్ - బుద్ధవనం**

మిస్ వరల్డ్ పోటీదారులు ఈ సాయంత్రం నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ లోని ఉన్న బుద్ధవనం ప్రాజెక్టును సందర్శిస్తారు.. బుద్ధ జయంతి రోజే ఈ సందర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం విశేషం. వారు జాతక వనాన్ని సందర్శించి బౌద్ధ బిక్షువులతో కలిసి ధ్యానంలో పాల్గొంటారు.

**(PTC/NLG)**

-----------------------

**వాతావరణం**

తెలంగాణ వ్యాప్తంగా నేటి నుంచి ఐదు రోజుల పాటు ఈదురుగాలులు, ఉరుములో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ రోజు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ను, రేపటి నుంచి మూడు రోజుల పాటు ఆరెంజ్ అలర్ట్ ను

జారీ చేశారు. సాధారణ ఉష్ణోగ్రతలు మూడు డిగ్రీల వరకు తగ్గవచ్చని వాతావారణ కేంద్రం తెలిపింది.

**DESK**

-------------------------

**పుష్కరాలు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈ నెల 15 నుంచి 26వ తేదీ వరకు జరిగే సరస్వతి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.అన్నీ భక్తులకు మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం 35 కోట్లరూపాయలతో శాశ్వత నిర్మాణాలను చేపట్టింది. మంత్రి శ్రీధర్ బాబు పుష్కరాల పనులను పర్యవేక్షిస్తున్నారు. దక్షిణ భారతదేశంలో కేవలం కాళేశ్వరంలోనే సరస్వతి పుష్కరాలు జరుగుతున్నాయి. దీంతో తెలంగాణతో పాటు ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి ప్రతిరోజు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేస్తున్న ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లను చేస్తోంది. ఘాట్ల వద్ద పారిశుద్ధ్య నిర్వహణకు సిబ్బందిని నియమించారు. నది ఒడ్డున 10 అడుగుల సరస్వతి విగ్రహం, అరచేతుల్లో తాళపత్ర గ్రంథాల నిర్మాణం ఈ పుష్కరాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

**(DESK)**

---------------------

**విరాట్ కోహ్లీ**

టెస్ట్ క్రికెట్ కు విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించారు. 14 ఏళ్ల ఈ ప్రయాణాన్ని ఎంతో ఆస్వాదించానని ఆయన ఇన్ స్టాలో పేర్కొన్నారు. టెస్ట్ ఫార్మాట్ తనకెన్నో పాఠాలు నేర్పిందని ఉత్తమ క్రికెటర్  గా మార్చిందని ఈ కెరీర్ తనకు గర్వకారణమని కోహ్లీ పేర్కొన్నారు. కోహ్లీ తన కెరీర్ లో 123 టెస్టులు ఆడి 9వేల 230 పరుగులు చేశారు. ఇందులో 30 సెంచరీలు, 31 ఆఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇప్పటికే కోహ్లీ టీ20ల నుంచి తప్పుకున్నారు. ఆయన ఇకపై వన్డే ఇంటర్ నేషనల్ మ్యాచ్ లు మాత్రమే ఆడతారు.

**DESK**

-------------------------